# RAF SECTOR

## NEWS CLIP

## 17/11/18

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Dainik Bhaskar (Mandla,M.P)**

# पुलिस जवानों ने किया फ्लैग मार्च



भास्कर न्यूज,नारायणगंज| आगामी विधान सभा चुनाव के मद्देनजर क्षेत्र में अमन और शांति व्यवस्था बनाये रखने पुलिस बल लगातार सक्रिय है। असामाजिक हरकतों पर पैनी नजर के साथ अपराधियो की धरपकड़ भी तेज कर दी गई है । इसके साथ ही हर एक मौके और मुस्तेदी दिखाती पुलिस लगातार अपना मार्च शहर और ग्रामो में कर रही है । गुरूवार को पुलिस के स्पेशल फोर्स के जवानों ने नारायणगंज के मार्गों पर अपना मार्च किया । थाना प्रभारी कांशीराम कुशवाहा के नेतृत्व में जवानों ने अपने हथियारों से लैस होकर मार्च करते हुये अपनी उपस्थिति दर्ज कराई। इसका उद्देश्य असामाजिक लोगो को ताकीद देना है कि चुनावो के मद्देनजर किसी भी अप्रिय वारदात को लेकर पुलिस बिल्कुल चौकन्नी है। क्षेत्र में हर हाल में अमन और शांति व्यवस्था बनाये रखने हेतु पुलिस अपनी सामर्थ्य से सक्षम है। मार्च के उपरांत पुलिस प्रशासन ने आम जनता से अपील की कि किसी भी बहकावे या प्रलोभन में आये बिना आगामी 28 नवंबर को विधानसभा के होने वाले आम चुनावों में मतदाता अपने मत का उपयोग निर्भीक और निडर होकर करें।

**Enadu (TS)**

# నల్లకుంటలో పోలీసుల కవాతు



ఆర్‌ఏఎఫ్ సిబ్బంది, పోలీస్ అధికారులు

**నల్లకుంట, న్యూస్‌టుడే:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. గురువారం సాయంత్రం నల్లకుంట పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యూనల్లకుంట, రైల్వేబ్రిడ్జి, నర్సింహాబస్తీ, బాయమ్మగల్లీ, ప్రధాన రహదారి తదితర ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్(ఆర్‌ఏఎఫ్) బలగాలు కవాతు నిర్వహించాయి. ఎన్నికల్లో అధికారులు, పోలీసులకు ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు వీరశేఖర్, కోటేశ్వర్‌రావు, కృష్ణయ్య, రమేష్‌నాయుడు, మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

**కాచిగూడ:** కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్‌ఏఎఫ్) సిబ్బంది కవాతు నిర్వహించారు. గురువారం కాచిగూడ ఇన్‌స్పెక్టర్ జానకిరెడ్డి ఆధ్వర్యంలో సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో ఆర్‌ఏఎఫ్ సిబ్బందితో కవాతు చేయించారు.

**Sakshi (TS)**

# స్వేచ్ఛగా ఓటు వేయండి



**కవాతు నిర్వహిస్తున్న కాచిగూడ పోలీసులు**

**కాచిగూడ:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కాచిగూడ పోలీసులు గురువారం వివిధ ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ ఎస్.జానకిరెడ్డి సూచించారు. కాచిగూడ పోలీస్‌స్టేషన్ నుంచి టూరిస్ట్ హోటల్ చౌరస్తా వరకు రోడ్డుపైన పోలీసులు కవాతు నిర్వహించారు.

Andhra Jyothi (TS)



కాచిగూడలో కవాతు నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

# కాచిగూడలో ఆర్‌పీఎఫ్ కవాత్

**బర్కత్‌పుర, నవంబర్ 15 (ఆంధ్రజ్యోతి) :** ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు కాచిగూడ సీఐ జానకిరెడ్డి తెలిపారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గురువారం కాచిగూడ పీఎస్ పరిధిలోని అక్వాహోటల్ చౌరస్తా నుంచి నింబోలిఅడ్డా టూరిస్టు హోటల్ వరకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జానకిరెడ్డి మాట్లాడుతూ కాచిగూడ పీఎస్ పరిధిలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా విస్తృతమైన బందోబస్తు నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీలు కూడా ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట సీఐ శ్రీనివాస్ కాచిగూడ ఎస్సైలు లక్ష్మయ్య, ధర్మ, మధు, డీఐ యాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# Photos of Deployment/ Fam-Ex of RAF








**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**